ప్రజాశక్తి

సోమవారం 5 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల



చెక్కులు అందజేస్తున్న మంత్రి నాగార్జున

పేదల సంక్షేమమే ధ్యేయం

మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జున తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డ్వాక్రా మహిళలకు 4వ విడత వైఎస్‌ఆర్ ఆసరా చెక్కులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ఎన్నికల ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికలకు ముందు డ్వాక్రా మహిళలకు రుణాలను నాలుగు విడతలగా రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. హామీ మేరకు డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా రుణమాఫీ చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నలమలపు అంజమ్మ, మాదిగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొమ్మూరి కనకారావు, ఎఎంసి చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి నలమలపు కష్ణారెడ్డి ,పి.పరంధామిరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు కంచర్ల సుదాకర్ ,పేరాల చెన్నకేశవులు, కొలకలూరి విజయకుమార్, ఎంపిటిసిలు సర్పంచులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థులపై కొనసాగుతున్న సందిగ్ధం

- ఆఖరు నిమిషం వరకూ వేచి చూసే ధోరణిలో ఎంపీ మాగుంట
- వైసిపి ప్రకటించాకే ఎంపీ అభ్యర్థిపై తెలుగుదేశం తుది నిర్ణయం
- రోజుకో పేరు తెరపైకి రావడంతో పార్టీల్లోనూ గందరగోళం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థులపై రెండు పార్టీల్లోనూ సందిగ్ధం నెలకొంది. ఇప్పటి వరకూ అధిష్టానాలు ఎంపీ అభ్యర్థులపై స్పష్టతకు రాలేదు. రోజుకో పేరు పార్టీల నుంచి తెరపైకి వస్తున్నాయి. సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. పార్టీలనుంచి ఎలాంటి స్పష్టతలేదు. వచ్చేపేర్లపై స్పందన కూడా లేదు. వైసిపి అభ్యర్థిని ప్రకటించాకే తమ అభ్యర్థిని ఎంపిక చేయాలనే ఆలోచనలో టిడిపి ఉంది. వైసిపి కూడా నాన్చుతోంది. సిట్టింగ్ ఎంపీ మాగుంటకు టిక్కెట్ ఇవ్వడానికి సముఖంగా లేని వైసిపి అధిష్టానం తెరపైకి పలువురు నేతల పేర్లను తెచ్చారు. బాలినేని మాత్రం మాగుంటకే ఇవ్వాలని పట్టు బడుతున్నారు. ఇప్పటికీ ఆయన అదే ఆలోచనలో ఉన్నారు. జిల్లా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అధిష్టానం తీరుపై తీవ్ర మనస్థాపంలో ఉన్న ఆయన హైదరాబాదులోనే ఉన్నారు. రీజినల్ కోఆర్డినేటర్‌గా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని నియమిం చాక ఆయన అధిష్టానంపై తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. మరోవైపు అభ్యర్థుల ఎంపిక వ్యవహారాల్లోనూ బాలినేని పాత్ర లేకుండా పోయింది. మార్కాపురం, గిద్దలూరు అభ్యర్థులను ఇటూ అటూ మార్పుల ప్రక్రియలోనూ బాలినేని పాత్ర లేదు. అదే సమయంలో ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి పేరును ప్రతిపాదించారు. దీనికి బాలినేని అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాదులో బాలినేనితో చెవిరెడ్డి భేటీ కూడా అయ్యారు. అయినప్పటికీ పరిణామాల్లో ఎలాంటి మార్పులేదు. తాజాగా సిఎం జగన్ సోదరుడు అనిల్‌రెడ్డి పేరు తెరపైకి వచ్చింది.ఆయన పేరు సోషల్ ▶ 2లో

ప్రపంచ కేన్సర్ డే ర్యాలీ

5లో

అంగన్‌వాడీల పోరాటం స్ఫూర్తిదాయకం

▶ 5లో

కేంద్ర బడ్జెట్లో ఏపీకి అన్యాయం

5లో

నాయకుల అవినీతి వల్లే పూజిత ఆత్మహత్య

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

పభుత్వ అధికారుల ఒత్తిళ్లు, అధికార పార్టీ నేతల బెదిరింపుల కారణంగా వేమూరు మండలం చావలి రైతు భరోసా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకురాలు బెల్లంకొండ పూజిత ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి. రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల జిల్లా కార్యాల యంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రమాదేవి మాట్లాడారు. అధికారం పార్టీ రాజకీయ నాయకుల అవినీతి తార స్థాయికి చేరడంతో పూజిత ఆత్మహత్యకు దారి తీసిందన్నారు. వాస్తవాలు పరిశీలిస్తే ఇదే పరిస్థితి అర్థమవుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో పని చేసే ఉద్యోగులను ప్రభుత్వం సేల్స్‌మాన్,సేల్స్‌గర్ల్స్‌గా చూస్తుందన్నారు. ఆర్‌బికెల్లో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అమ్మకాలపై టార్గెట్లు నిర్ణయించి ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఆర్‌బికెల ద్వారా వ్యాపారాలు సక్రమంగా జరగకపోతే ఉద్యోగులపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. మానసిక ఒత్తిళ్లు తాళ్లలేక కొందరు ఉద్యోగులు అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. గ్రామాల్లో రైతులు అధిక శాతం ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఎరువులు అప్పు తెచ్చుకుని పంట చేతికొచ్చాక రుణం తీర్చడం అనావాయితీగా అనాదిగా కొనసాగు తుందన్నారు. ఆర్‌బికెల్లో వ్యాపారాలు సక్రమంగా జరగక పోవడంతో అధికార పార్టీ నాయకులు అవినీతికి పాల్పడటంతోనే అందులో పని చేస్తున్న ఉద్యోగులు నోరు మెదపలేని పరిస్థితి ఏర్పడినట్లు తెలిపారు. ఫలితంగా ఉద్యోగుల ఆత్మ హత్యలకు దారి తీసే దుస్థితి ఎదురైందన్నారు. పూజిత ఆత్మహత్యకు దారి తీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని రమాదేవి డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూవివాదాలతో రెవెన్యూ అధికారులపై దాడులు పెరిగి హత్యలకు దారితీస్తున్నాయని రమాదేవి ▶ 2లో

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రమాదేవి

నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

వైసిపి ఎమ్మెల్యేల హాజరుపై సందేహాలు

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆఖరి సమావేశాలు సోమవారం నుంచిప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ, కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. అసెంబ్లీ, మండలి సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. అనంతరం సమావేశాలు ప్రారంభ మవుతాయి. సభ ఎన్ని రోజులు నిర్వహించాలనేది బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బిఎసి) నిర్ణయిస్తారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేష్ త్వరలోనే వెలువడనున్న నేపథ్యంలో సభను మూడు రోజుల్లోనే ముగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష టిడిపి మరి కొన్ని రోజుల పాటు సభ నడపాలని కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు వ్యవహారాల్లో నిమగ్నమమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎక్కువ రోజులు సభను నడిపే పరిస్థితి లేదని భావిస్తున్నారు. ఈనెలాఖరు లోపు ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున ఓటర్లను ఆకట్టుకునేలా సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ నిధులు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఫిబ్రవరి 7న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను సమర్పించనున్నారు. రానున్న ఆర్థిక సంవత్సరం 2024-25లో మొదటి మూడు నెలలు (ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు) ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి సమర్పించనున్నారు. బడ్జెట్‌పై చర్చ అనంతరం ఈనెల 8న సభ వాయిదా పడుతుందని తెలుస్తుంది. అసెంబ్లీ ▶ 2లో

మహిళల అభివృద్ధికి పెద్దపీట: మంత్రి

ప్రజాశక్తి-పొదిలి

అన్ని రంగాల్లో మహిళలు అభివద్ధి చెందాలని తపనతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వారికి పెద్దపీటవేస్తూ మహిళా పక్షపాతిగా నిలిచారని రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి మరియు కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆదివారం మర్రిపూడి వెలుగు కార్యాలయ ఆవరణలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సురేష్ మాట్లాడుతూ అక్క చెల్లెమ్మలకు అన్ని రకాల పథకాలు నేరుగా వారి ఖాతాలకందిస్తూ మహిళా సాధికారితకు వైసీపీ ప్రభుత్వం పెద్దపీట వేసింది అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ పచ్చ చొక్కాలకి పథకాలు అందిస్తే నేడు మన జగనన్న ప్రభుత్వం పార్టీల కతీతంగా, కుల, మతాలకతీతంగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథం లా భావించి 99% హామీలను ఈ జగనన్న ప్రభుత్వం అమలుపరిచిందనీ కొనియాడారు. మర్రిపూడి మండలం లోని ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించేందుకు కషి చేస్తానన్నారు. ప్రుదులగిరి లక్ష్మీనరసింహస్వామి కొండకు ఘాట్ రోడ్డు, గుండ్లసముద్రం మర్రిపూడి చెరువులకు సాగునీరు అందించేందుకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వెలుగు పీడీ వసుంధర దేవి, ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ డి. మల్లికార్జున రావు, మర్రిపూడి, చిమట సొసైటీ చైర్మన్లు బివి భాస్కర్ రెడ్డి, మాకినేని వెంకటరావు, పార్టీ మాజీ కన్వీనర్లు ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, బోధ రమణారెడ్డి, భోగసముద్రం విజయభాస్కర్ రెడ్డి, మండల నాయకులు మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, మర్రిపూడి సర్పంచ్ కదిరి భాస్కరరావు, ధర్మవరం సర్పంచ్ గంగిరెడ్డి రమణారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కొండ్రు ఇజ్రాయిల్, వెలుగు ఏపీఎం బాబురావు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అంబటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు

ఎంపీ అభ్యర్థిపై కొనసాగుతున్న సందిగ్ధం

(మొదటిపేజీ తరువాయి)

మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఇక మాగుంట విషయానికి వస్తే ఆఖరు నిమిషం వరకూ పార్టీలో ఉండాలనే ఆలోచనలో ఉన్నారు. వేచి చూడాలనే నిర్ణయించుకున్నారు. బాలినేని వత్తిడి మేరకు అధిష్టానం సానుకూల నిర్ణయం తీసుకుంటుందా? లేక కొత్తవారికి అవకాశం ఇస్తుందా?అనేదీ తేలాల్సి ఉంది. ఏదేమైనా ఎంపీ అభ్యర్థిపై వైసిపి అధిష్టానం తర్జనభర్జన పడుతోంది. బాలినేని ఒప్పించి కొత్తవారిని పెట్టాలనే అధిష్టానం కనిపిస్తోంది. బాలినేని అంగీకరించ నందునే వాయిదా వేస్తున్నారు. ఆరో జాబితాలో కొన్ని కొన్నిపార్లమెంట్ సీట్లు వెల్లడించినప్పటికీ ఒంగోలుపై నిర్ణయం తీసుకోలేదు. పార్టీ నుంచి ప్రకటన వచ్చాకే ముందుకు పోవాలని మాగుంట భావి స్తున్నారు. అధిష్టానం తీరుపై అసంతృప్తిగా ఉన్న మాగుంట కూడా పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశాలకు వెళ్లడం లేదు. ఇలా ఇద్దరు కీలక నేతలూ పార్టీతీరుపై అసంతృప్తితోనే ఉన్నారు. తెలుగుదేశం కూడా ఎంపీ అభ్యర్థిపై స్పష్టతకు రాలేదు. వైసిపి ప్రకటించాకే తుది నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.ఎందుకుంటే మాగుంటకు వైసిపి టిక్కెటు నిరాకరిస్తే ఆయన టిడిపిలోకి వస్తారనే ఆలోచనలోనే ఉన్నారు. ఒక వేళ వైసిపి ఆఖరు నిమిషంలోనైనా మాగుంటకే ఖరారు చేస్తే అపుడు ఎవరన్న దానిపై దృష్టి సారించనున్నారు.ప్రస్తుతం ఆ పార్టీ నుంచి కొన్ని పేర్లు పరిశీలనలో ఉన్నా ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనలోనూ ఉన్నారు. టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ పేరు అధిష్టానం పరిశీలనలో ఉంది. బీసీల్లో ఆదరణ ఉంటుందని భావిస్తున్నారు. అసెంబ్లీ స్థానాల్లోనూ బీసీలకు అవకాశం ఇవ్వనందున ఎంపీ సీటు ఇస్తే సమతుల్యత సరిపోతుందని భావిస్తున్నారు. ఏదేమైనా దీనిపైనా నిర్ణయంలో స్పష్టత లేదు. ఎంపీ సీటు కోసం మరికొందరు నేతలు కూడా ప్రయత్నాల్లో ఉన్నారు. ప్రస్తుతం మాత్రం మాగుంట కోసమే ఎదురు చూపులు అన్నట్లుగా పార్టీలో చర్చ సాగుతోంది. ఎందుకంటే ఆర్థిక అంశాలే ఇక్కడ కీలకంగా కనిపిస్తున్నాయి. మాగుంట వస్తే ఆర్థికంగా కూడా అసెంబ్లీ అభ్యర్థులకు కొంత ఊరట కలుగుతుందని భావిస్తున్నారు. రెండుపార్టీల్లోనూ అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక పూర్తయింది. అభ్యర్థులు ఈపాటికే నియోజకవర్గాల్లో ప్రచారంలో ఉన్నారు. పార్టీ ఎజండాలతో ముందుకు పోతున్నారు. ఎంపీ అభ్యర్థుల ఎంపికే పార్టీలకు సవాలుగా మారింది.

నాయకుల అవినీతి వల్లే పూజిత ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. అధికారపక్షం అండదండలతోనే రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారులపై దాడులకు తెగబడుతూ హత్యలు చేసేందుకు సైతం వెనుకాడడం లేదన్నారు. శ్రీకాకుళం జిల్లాలో తహశీల్దారు రమణయ్యను ఆయన ఇంటి వద్దే దారుణంగా హత్య చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులకే రక్షణ కరువైతే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. హత్యకు గురైన తహశీల్దారు రమణయ్య కుటుంబానికి రమాదేవి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎంజిల్లా కార్యదర్శి గంగయ్య మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకున్న పూజిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడితే వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందన్నారు.ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై. భాస్కరరావు పాల్గొన్నారు.

సిఐ, ఎస్ఐలను సన్మానించిన జడ్‌పిటిసి

ప్రజాశక్తి-కొనకనమిట్ల: స్థానిక పోలీస్ స్టేషన్లో పొదిలి సీఐ మల్లికార్జునరావు, ఎస్ఐ బి బ్రహ్మానాయుడులను కొనకనమిట్ల జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, రేగడపల్లి సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు దొంతిరెడ్డి చిన్నవెంకటరెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించారు. మండలంలోని పలు సమస్యలను జడ్పిటిసి ఏడుకొండలు సిఐకు వివరించారు.

సిపిఎం నాయకుడు వెంకటసుబ్బయ్య మృతి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

సిపిఎం ఒంగోలు నగర మాజీ కమిటీ సభ్యులు దేవరంపాటి వెంకటసుబ్బయ్య(85) శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సిపిఎం ఒంగోలు నగర కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. 2006 నుంచి సిపిఎం నాయకులుగా, ఒంగోలు నగర 48వ డివిజన్ శాఖ కార్యదర్శిగా సేవలు అందించారని పార్టీ నాయకులు తెలిపారు. సిపిఎం నిర్వహించిన ఇళ్ల స్థలాల పోరాటం, స్థానిక సమస్యలు, రేషన్ కార్డులపై పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. 48వ డివిజన్లో ఖాళీ స్థలాన్ని పార్కుగా చేయాలని చేసిన పోరాటంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారని వివరించారు. సిపిఎం పార్టీ అంటే ఎంతో ఇష్టంగా పని చేసేవారని, ఆయన సేవలు పార్టీ మరిచిపోదని కొనియాడారు. ఆయన మృతదేహంపై సిపిఎం రాష్ట్ర నాయకులు వై సిద్దయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, పార్టీ నగర కార్యదర్శి జి రమేష్ ఎర్ర జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాలం సుబ్బారావు, జి శ్రీనివాసులు, పి కల్పన, నగర పార్టీ నాయకులు తంబి శ్రీనివాసులు, ఎస్డి హుస్సేన్, దామా శ్రీనివాసులు, దారా వెంకటేశ్వర్లు, మారెళ్ళ సుబ్బారావు, ఏవీ పుల్లారావు, జి నర్సయ్య, బి ముసలారెడ్డి, జి బిస్మాచారి, జి ఆదిలక్ష్మి, ఏ లక్ష్మీనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు కెఎఫ్ బాబు, పాపని సుబ్బారావు, ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటసుబ్బయ్యకు నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల: పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీ లే అవుట్లలోని లబ్ధిదారుల ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగా చేయాలని మార్కాపురం సబ్ రిజిస్ట్రార్ ఎండీయం హుస్సేన్, ఎంపిడివో నాసర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిన్న దోర్నాల సచివాలయంలో జరుగుతున్న లే అవుట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వారు పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. జగనన్న లేఅవుట్లో ఎస్పిఐ ద్వారా రిజర్వేషన్ అయ్యేలా సచివాలయ సిబ్బంది, వీఆర్‌ఓలు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సునీత, భవిత, రంగయ్య, కృపాచారి, వీఆర్‌ఒ రామయ్య పాల్గొన్నారు.

నాలుగో విడత 'ఆసరా' పంపిణీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు: ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో మహిళలకు పెద్దపీట వేశారని రాష్ట్ర మంత్రి, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. స్థానిక హైస్కూలు ఆవరణలో ఆదివారం జరిగిన ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కార్యక్రమానికి ఏపీఎం బి సుధాకరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం మేర అమలు చేశారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ సంపదను దోచుకుతిన్నారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. సంతనూతలపాడు మండలంలో నేటి వరకు నాలుగు విడతలుగా 1013 డ్వాక్రా మహిళా గ్రూపులకు 38 కోట్ల మేర రుణమాఫీని అమలు చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ముందుగా సీఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి ఎంపీపీ బి విజయ, జడ్పిటిసి దుంపా రమణమ్మ, ఏరియా కోఆర్డినేటర్ విజయమ్మ, ఎంపీడీవో శ్రీహరి, వైసిపి మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, సొసైటీ చైర్‌పర్సన్ దుంపా యలమందారెడ్డి, వైస్ ఎంపీపీలు టి రాగమ్మ, ఎం సులోచన, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే రమణ, సీసీలు ఝాన్సీరాణి, లక్ష్మి, శ్రీనివాసులు, రామాంజనేయులు, మహిళలు పాల్గొన్నారు.

'వెలిగొండ'కు అవసరమయ్యే...

నిధులన్నీ ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించాలి: ప్రజాసంఘాలు

ప్రజాశక్తి-మార్కాపురం: 'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' పూర్తి కావడానికి అవసరమైన నిధులను ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. వెలిగొండ కోసం, నిర్వాసితుల ప్యాకేజి కోసం ఈ నెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు గుమ్మా బాలనాగయ్య, దగ్గుపాటి సోమయ్య ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు ప్రభుత్వ నిర్లక్ష్యం, చిత్తశుద్ధిలేని కారణంగా 2012కు పూర్తి కావలసిన ప్రాజెక్టు నేటికీ పూర్తి కాలేదన్నారు. ప్రాజెక్టుకు అవసరమైన నిధులను బడ్జెట్లలో కేటాయించకపోవడం, ప్రాజెక్టుపై శ్రద్ధ లేకపోవడం వలన పనులు నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ప్రాజెక్టు కోసం, నిర్వాసితుల కోసం కనీసం రూ.1,500 కోట్లు తగ్గకుండా కేటాయించాలన్నారు. ఈ ధర్నాలో వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల ప్రజలు, మార్కాపురం ప్రాంతంలోని రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, అన్ని తరగతుల ప్రజలు హాజరై ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు.

నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

సమావేశాలు అతి తక్కువ రోజులు మాత్రమే జరిగే అవకాశం ఉన్నందున వివిధ అంశాలపై సమగ్ర చర్చ జరిగే వీలు ఉండదని భావిస్తున్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల నుంచి ఎంతమంది ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారు అనే విషయమై స్పష్టత లేదు. ఈ పాటికే వైసిపి చెందిన సంతనూతలపాడు, దర్శి, కనిగిరి ఎమ్మెల్యే సుధాకర్ బాబు, మద్దిశెట్టి వేణుగోపాల్, బుర్రా మధుసూదన యాదవ్‌కు వైసిపి అధినేత జగన్ తిరిగి ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించడం లేదు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి అధిష్టానం తీరుపై ఆగ్రహంతో హైదరాబాద్‌లోనే ఉన్నారు. ప్రకాశం జిల్లాలోని వైసిపి ఎమ్మెల్యేలు పలువురు తమ స్థానాల మార్పుతో రానున్న రోజుల్లో తమ రాజకీయ భవిష్యత్ విషయమై ఆందోళనలో ఉన్నారు. సిఎం జగన్ తమ నియోజక వర్గాలకు ఇచ్చిన హామీల అమలుకు సంబంధించి నిధులు చేయలేదు. ఇటీవల సిఎంను కలిసి నిధుల విడుదల చేయాలని కోరారు. ఒంగోలు, కొండపి నియోజక వర్గాలకు తప్ప ఇతర నియోజకవర్గాలకు నిధులు విడుదల కాలేదు. బాపట్ల, చీరాల నియోజకవర్గాలకు నిధులు విడుదల చేయ లేదు. ఇప్పుడైనా నిధులు మంజూరు చేస్తే ప్రజలకు చెప్పుకునే వీలు ఉంటుందని వైసిపి ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో తమ నియోజకవర్గాలకు నిధుల విడుదల కోసం ఎమ్మెల్యేలు దృష్టి సారించనున్నారు.

మార్కాపురం పట్టణ వాసి గుర్రం శేఖర్, తండ్రి: ప్రసంగి అనే వ్యక్తికి చెందిన పాత పాస్‌పోర్టు పోయినది. పాత పాస్‌పోర్టు నెం: G7837291. మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటరు నుండి బైక్‌పై వెళుతుండగా తర్లుపాడు రోడ్డులో గల విండో ఫ్యాక్టరీ వాటర్ ట్యాంకు సమీపంలో 31-01-2024 బుధవారం జారి పోయినది. వెతికినా కనిపించలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరు.

గుర్రం శేఖర్, మార్కాపురం.
సెల్: 8497991280.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 843/2019

ఇన్

ఓ.ఎస్.100/2014

సిండికేట్ బ్యాంకు, మార్కాపురం
రిప్రజెంటెడ్ బై ఇట్స్ చీఫ్ మేనేజర్
మార్కాపురం, బ్రాంచి .... పిటీషనర్

వర్సెస్

తాతపూడి జయశ్యామూల్ జయపాల్ అలియాస్
శ్యామూల్ జయపాల్ మరియు ముగ్గురు ఇతరులు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

4వ రెస్పాండెంట్ అడ్రసు

గజ్జర్లపూడి వసంత రాజకుమారి
భర్త: సిఎంఎ ప్రసాద్, వయసు: 54 సం॥,
గ్రేడ్2, హిందీ పండిట్, ఎబిఎం హైస్కూల్,
మార్కాపురం.

4వ రెస్పాండెంట్‌పై నోటీసు

పై నెంబరు గల కేసు పిటీషనర్/ వాది ఫైనల్ డిక్రీ నిమిత్తం మీపై సదరు కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. అయితే ఈ కేసులో నీకు కోర్టు ద్వారా నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు నీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయాలని ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున తేదీ: 13-02-2024 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా లేక ప్లీడరు గారి ద్వారా హాజరై నీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 13-02-2024

జెఎస్‌ఆర్ కృష్ణశాస్త్రి,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
మార్కాపురం.

వాడి వేడిగా మండల పరిషత్ సమావేశం

తాగునీటి సమస్యపై ధ్వజమెత్తిన ఎంపిటిసీలు, సర్పంచులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

వేసవి కాలం రాకముందే గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, చేతిపంపుల్లో నీటి ధార తగ్గిపోయిందని వైస్ ఎంపిపీ మెట్టు వెంకటరెడ్డి, సర్పంచులు పిన్నిక పిచ్చయ్య, పొలూరి లక్ష్మీవెంకటేశ్వర్లు, పి సిద్ధాభినబి ధ్వజమెత్తారు. ఆదివారం ఎంపిపీ మోరబోయిన మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో అధికారులపై మండిపడ్డారు. వద్దిమడుగు, గనివానిపాడు, మునగపాడు, వెలిగండ్ల, నాగిరెడ్డిపల్లె, బచ్చలకూరపాడు గ్రామాలకు సాగర్ నీటి సరఫరా నెలల తరబడి నుంచి నిలిచిపోయిందని, ఆ శాఖ అధికారులు సర్వసభ్య సమావేశానికి ఎందుకు హాజరు కావటం లేదని వైస్ ఎంపిపీ మెట్టు ప్రశ్నించారు. ఉపాధి పనులకు సంబంధించిన నివేదికలు ఇవ్వకుండానే సమావేశంలో ఎపిఒ బుల్లెన్‌రావు మాట్లాడటం ఏమిటని ఆయన పని తీరుపై వైస్‌ఎంపిపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో జరిగే ఉపాధి పనుల

ఎపిఒపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైస్‌ఎంపిపీ మెట్టు వెంకటరెడ్డి

వివరాలు సర్పంచులకు తెలియచెప్పకుండానే పనులు చేయడం ఏమిటని తప్పుపట్టారు. అధికారులు పూర్తి సమాచారంతో సమావేశాలకు రావాలని, గతంలో చర్చించిన సమస్యలను పరిష్కరించారా లేదా అన్న విషయాలపై నివేదికలు అందించాలని ఎంపిపీ మోరబోయిన మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి కొండలు అధికారులను ఆదేశించారు. పొదిలి ఆర్టీసీ డిపో నుంచి కంభంకు బస్సు నడపాలని, చిన్నారికట్ల సింగిల్‌విండో అధ్యక్షులు ఉడుముల కాశిరెడ్డి కోరారు. పొదిలి నుంచి మునగపాడు, ముమ్మాయిపాలెం వరకు నడుస్తున్న ఆర్టీసీ బస్సు ఆలస్యంగా వస్తోందని దీంతో విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ సిద్ధాభి నబి అన్నారు. ఈ సమావేశంలో ఎంఇఒ ఎస్‌కె డాంగేషరీఫ్, గొట్లగట్టు పిహెచ్‌సి వైద్యాధికారి వి నరేంద్ర, కొనకనమిట్ల పశువైద్యాధికారి అమూల్య, వ్యవసాయ అధికారి ప్రసన్న రంగలక్ష్మి, ఉద్యాన అధికారి రమేష్, హౌసింగ్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇలు బాలాజీ నాయక్, నిరంజన్, నారాయణస్వామిలు ఆయా శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జి జెనిఫా, ఇఒఆర్‌డి ఆర్ జనార్దన్, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు రెహమాన్, ఎంపిటిసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మార్కాపురం

అనుమానాస్పదంగా పడివున్న వ్యక్తి మృతదేహాన్ని మార్కాపురం పట్టణంలోని ఆర్‌టిసి డిపో ఎదురుగా ఉన్న బోడపాడు రోడ్డులో ఆదివారం గుర్తించారు. పట్టణ ఎస్ఐ షేక్ అబ్దుల్ రహమాన్ మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో దెబ్బతిన్న ఆర్‌టిసి బస్సులు

ఎదురెదురుగా ఢీకొన్న బస్సులు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ఆర్‌టిసి బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఈ ఘటన ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం తాడివారిపల్లె వద్ద ఘాట్ రోడ్డు మూలమలుపులో ఆదివారం చోటు చేసుకుంది. గిద్దలూరు నుంచి ఒంగోలుకు బస్సు వస్తోంది. అదే సమయంలో ఒంగోలు నుంచి గిద్దలూరుకు మరో బస్సు వెళ్తుంది. ఘటనా స్థలం బస్సులు రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. రెండు బస్సుల ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. ఇవి రెండూ గిద్దలూరు డిపోకు చెందిన బస్సులు.

పాడె మోసిన మహిళలు

ప్రజాశక్తి-శింగరాయకొండ: జరుగుమల్లి మండలం కె బిట్రగుంట గ్రామానికి చెందిన చేజర్ల అంజమ్మ(90) అనే వృద్ధురాలు అనా రోగ్యంతో ఆది వారం మృతి చెందింది. అంత్యక్రియల్లో భాగంగా ఇద్దరు మహిళలు అంజమ్మ పాడి మోసి అందిరినీ ఆశ్చర్యపరిచారు. అంజమ్మకు ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు, మనవాళ్లు, మనవరాళ్లు, ముదిమనవళ్లు, ముది మనవరాలు కలిపి మొత్తం 20 మంది ఉన్నారు.

వృత్తికి వన్నెతెచ్చిన వీరాంజనేయులు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన వ్యక్తి హస్తి వీరాంజనేయులు అని ప్రభుత్వ పాఠ్యపుస్తకాల రాష్ట్ర డైరెక్టర్ కే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సీ నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ గత నెల 31న పదవీ విరమణ చేసిన హస్తి వీరాంజనేయులు సన్మాన కార్యక్రమం ఆదివారం సీ నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద జరిగింది. హస్తి వీరాంజనేయులు తాను విద్యను అభ్యసించిన పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా పని చేస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతోపాటు, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభివృద్ధికి పాటుపడ్డారని వక్తలు కొనియాడారు.

ఈ సందర్భంగా హస్తి వీరాంజనేయులును ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఎస్ పురం, పీసీ పల్లి, వెలిగండ్ల, మర్రిపూడి ఎంఈఓలు జె ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, ఆర్ శ్రీనివాసులు, డి రామిరెడ్డి, డి ప్రసాద్‌రెడ్డి, జెవివి రాష్ట్ర నాయకులు మాలకొండారెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ ముప్పాళ్ళ శ్యామలమ్మ, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు జె వెంకట్రావు, షేక్ పాదుషా, ఎపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు తోట శ్రీనివాసులు జెఎస్ ఆనంద్ బాబు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వర్ రెడ్డి, ఇర్ల కొండయ్య, ఎన్ వెంకటరామయ్య, కిరణ్ కుమార్ రాజు, గోదాసు వేమనారాయణ, బి డేవిడ్, మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ గౌస్, వైసిపి నాయకులు వసంతకుమార్, మూరం మెరార్జీ, మాజీ సర్పంచ్ నరసింహారాజు, ముప్పాళ్ళ వెంకట నరసరాజు, పలువురు ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమం జగన్‌కే సాధ్యం: తాటిపర్తి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దేశ రాజకీయాల్లో ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని విధంగా రూ.2 లక్షల 50 వేల కోట్ల సంక్షేమాన్ని ప్రజలకు అందజేసిన ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందని వైసీపీ యర్రగొండ పాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం పెద్దదోర్నాల లోని శివసదన్‌లో వైఎస్సార్ ఆసరా వారోత్సవా ల్లో భాగంగా వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలకు రూ.3.96 కోట్ల ఆసరా చెక్కును పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాబి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో నిలదొక్కు కోవటంతో పాటు, ఆర్థిక స్వావలంబన దిశగా వారిని ముందుకు తీసుకుని వెళ్లారన్నారు. అమ్మ ఒడి, పేదలందరికీ ఇళ్లు, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, కాపునేస్తం వంటి మరెన్నో పథకాలను ప్రజలకు చేరువ చేయటంతో పాటు, విద్య, వైద్యాన్ని ప్రతి గడపకూ చేర్చారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందుకు అక్కచెల్లెమ్మలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని మహిళలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మా పద్మజ యల్లేష్, సర్పంచ్ చిత్తూరి హరిక, ఉప సర్పంచ్ రసూల్, గంటా వెంకట రమణా రెడ్డి, జడ్పిటిసి చంద్రకాంత్ నాయక్, నాయకులు గుండారెడ్డి రమణారెడ్డి, అమ్మిరెడ్డి రామిరెడ్డి, జోగి వెంకట నారాయణ, సర్పంచ్‌లు పవన్ కుమార్, యక్కంటి వెంకటేశ్వర్‌రెడ్డి, కోటిలింగం, ఐకెపి ఏసీ లక్ష్మిరెడ్డి, ఏపిఎం పోలయ్య, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా విజేత కళాశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరిలోని విజేత ఐఐటీ అండ్ నీట్ అకాడమీ కళాశాల వార్షికోత్సవం పవిత్ర కళ్యాణ మండపంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్టేట్ ర్యాంకులు సాధిస్తున్నటువంటి విజేత అకాడమీ కనిగిరిలో స్థాపించడం వల్ల చాలా ఉపయోగ కరంగా ఉన్నదని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కళాశాల కరస్పాండెంట్ పసుపులేటి అరుణోదర్ మాట్లాడుతూ అత్యధిక శాతం ఫలితాలు సాధిస్తున్న విద్యా సంస్థ తమదని ఐఐటీ, నీట్ ర్యాంకుల సాధనే ధ్యేయంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యులు గుత్తి శ్రీధర్ మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో 1 నుంచి 5 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.5 లక్షలు, 5 నుంచి 10 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.లక్ష నగదు బహుమతి ఉన్నత చదువుల కోసం అందిస్తానని తెలిపారు. గత సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మానవతా సంస్థ ద్వారా నగదు బహుమతిని అందించామని అన్నారు. బల్లిపల్లి పంచాయతీ సర్పంచ్ మోహనరావు ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందించారు.

6న వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మార్కాపురంలో ఈ నెల 6వ తేదీన దివ్యాంగులు, వయో వృద్ధులకు ఆలింకో సంస్థ హైదరాబాద్ వారు మంజూరు చేసిన ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సహాయ సంస్థ జిల్లా మేనేజర్, సహాయ సంచాలకులు జి అర్చన, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య ఆదివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో మార్కాపురం మార్కెట్ యార్డు ఆవరణలో శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎడిఎంపిఏ సారథ్యంలో 2020 జనవరిలో మార్కాపురం, యర్రగొండపాలెం

గుమ్మా రాజయ్య

లలో ఉపకరణాల మంజూరుకు గుర్తింపు శిబిరం నిర్వహించారు. ఆ శిబిరంలలో అర్హులను ఎంపిక చేశారు. వీరందరికీ అప్పటిలో నమోదు చేసిన వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్స్, సంక కర్రలు, అంధుల చేతి కర్రలు, శ్రవణ యంత్రాలు తదితర ఉపకరణాలు ఉచితంగా అందజేయనున్నట్లు చెప్పారు. అప్పటిలో ఈ శిబిరానికి హాజరై రశీదు పొందిన దివ్యాంగులు, వయో వృద్ధులు అందరూ సదరు రశీదుతో పాటు సదరం సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఆదాయ సర్టిఫికెట్, యూడి ఐడి కార్డు, మూడు ఫోటోలు తీసుకొని ఉదయం 9 గంటలకు మార్కెట్ యార్డు కార్యాలయానికి హాజరు కావాలని వారు కోరారు.

పొదిలి సిఐగా మల్లికార్జునరావు

ప్రజాశక్తి-పొదిలి: ఎన్నికల బదిలీలో భాగంగా పొదిలి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా డి మల్లికార్జునరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివారం పొదిలికి వచ్చిన మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డిని ఆయన మర్యాదపూర్వగా కలిసి సత్కరించారు.

కనిగిరి ఎస్ఐగా త్యాగరాజు

ప్రజాశక్తి-కనిగిరి: కనిగిరి సబ్ ఇన్‌స్పెక్టర్‌గా టి త్యాగరాజు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. నూతన ఎస్ఐ త్యాగరాజును కనిగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు శాంతియుతమైన వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ త్యాగరాజు కోరారు. గతంలో ఎన్నికల సందర్భంగా కేసులు నమోదైన, రౌడీ షీటర్లుగా ఉన్నవారిపై గట్టి నిఘా ఉంచుతామని పేర్కొన్నారు. కనిగిరిలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సంక్షేమ సారథిని మరోసారి గెలిపించుకుందాం

ప్రజాశక్తి-పొదిలి: గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో ప్రజలకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మార్కాపురం శాసనసభ్యులు

సచివాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం పొదిలి పట్టణంతో పాటు మండలంలోని ఏలూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొదిలి నగర పంచాయతీలోని 2, 4, 5, 6 సచివాలయాల పరిధిలో డాక్టర్ వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్, నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి లక్షలాది రూపాయలను వారి ఖాతాలలో నేరుగా జమచేసి సంక్షేమాన్ని వారి ఇంటికే అందించిన ఘనత మన ప్రభుత్వానిదే అన్నారు. అనంతరం మండలంలోని ఏలూరు గ్రామ పంచాయతీ నూతన సచివాలయం హెల్త్ క్లినిక్ సెంటర్ భవనాలతోపాటు టి సల్లూరు, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలలో నూతన సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఏలూరు సర్పంచ్ తాళ్లూరు సింగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, ఏలం వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కె నూర్జహాన్ బేగం, గొలమారి చెన్నారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, యక్కలి శేషగిరిరావు, కంకణాల రమేష్, ఆనికాళ్ల ఈశ్వరరెడ్డి, ఎస్‌కె మస్తాన్‌వలి, సిసికెఆర్ శ్రీనివాసరెడ్డి, బజాజ్ రమణారెడ్డి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు గుజ్జుల సుబ్బారెడ్డి, మండల వైఎస్‌ఆర్ యూత్ అధ్యక్షులు గుజ్జుల గిరిబాబురెడ్డి, పంచాయతీ కార్యదర్శి యు శేషగిరి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.

ప్రభుత్వ భూమిలో నిర్మాణం నిలిపివేత

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకంలో బాలా త్రిపురసుందరి అమ్మవారు ఆలయం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలోని నిర్మాణాన్ని ఆదివారం మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా పరిశీలించారు. నిర్మాణం పనులను వెంటనే నిలిపివేయాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒ శివలింగయ్య, సర్వేయర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

బలరాంను కలిసిన ఆమంచి వర్గీయులు

బలరాంను కలిసిన ఆమంచి వర్గీయులు

ప్రజాశక్తి - చీరాల

నిన్నటి వరకు మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణమోహన్‌కు అత్యంత సన్నిహితులుగా ఉన్న వ్యక్తులు వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తికి మద్దతు ప్రకటించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్ ప్యానెల్‌లో స్వతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్‌గా ఎన్నికైన సల్లూరి సత్యానందం, పైడి రాజేష్, గరికపాటి సుధీర్ తదితరులు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వీరితో పాటు చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసీపీ పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, కలవకూరి యానాదిరావు, జేసీఎస్ ఇంచార్జీ కోలా శివ, వాసిమల్ల బ్రదర్స్ పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎంపీ మోపిదేవి, డాక్టర్ గణేష్

ఆసరా చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

డ్వాక్రా మహిళలకు పూర్తిగా రుణమాఫీ చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే చెందిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు, వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఈపూరు గణేష్ అన్నారు. 4వ ఆసరా చెక్కుల పంపిణీ ఆదివారం నిర్వహించారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సభలో డ్వాక్రా రుణమాఫీ చెక్కులు పంపిణీ చేశారు. సభకు ఎంపీపీ రత్న ప్రసాద్ అధ్యక్షత వహించారు. నాలుగు విడతలుగా చెప్పిన ప్రకారం డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేయడం ద్వారా మహిళల ఆర్థిక ఎదుగుదలకు సిఎం జగన్ కృషి చేశారని అన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలను చూసినప్పటికీ చెప్పినవి చెప్పినట్లుగా సంక్షేమ పథకాల అమలు జరిపిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే చెందుతుందని కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పైనం ఏడుకొండలరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగరాజును సన్మానిస్తున్న ఫోటోగ్రాఫర్లు

నాగరాజుకు సన్మానం

ప్రజాశక్తి - బాపట్ల

ఛాయా గ్రహణంలో జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్న ఫోటోగ్రాఫర్ పీవీఎస్ నాగరాజు గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా ఫొటోగ్రాఫిక్ అలైడ్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ (పట్వా) సభ్యులు ఘనంగా సన్మానించారు. మండలంలోని ముత్తాయపాలెంలో పవన్ డిజిటల్ స్టూడియో లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నాగరాజును అభినందించారు. ఈ సందర్భంగా పట్వా అధ్యక్షుడు సంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీలో నాగరాజుకి గౌరవ డాక్టరేట్ రావటం ఫోటోగ్రఫీ రంగానికే గర్వకారణమని అన్నారు. నాగరాజు ఇప్పటివరకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దాదాపు 181అవార్డులు అందుకోవడం ఉమ్మడి గుంటూరు జిల్లాకే గర్వకారణమని అన్నారు. కార్యక్రమంలో పట్వా ప్రధాన కార్యదర్శి డి శంకరరావు, ఉపాధ్యక్షుడు ఎఎం షరీఫ్, సహాయ కార్యదర్శి కె దుర్గాప్రసాద్, కోశాదికారి టి హరిబాబు పాల్గొన్నారు.

16న కార్మిక, రైతాంగ సమ్మె

ప్రజాశక్తి - రేపల్లె

కార్మిక, రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఫిబ్రవరి 16న గ్రామీణ ప్రాంత సమ్మెలో అంగన్‌వాడీలంతా పాల్గొని జయప్రదంచేయాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె అజయ్ కుమార్ కోరారు. స్థానిక సీఐటీయు కార్యాలయంలో 42రోజుల సమ్మెలో గుర్తించిన అంగన్‌వాడి కార్యకర్తల శిక్షణ తరగతులు నిర్వహించారు. అంగన్‌వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేతనాలు అమలు చేయాలని, అంగన్‌వాడీల పోరాటం నిర్వహించినప్పటికి ప్రభుత్వం అంగన్‌వాడీలకు కల్పించవలసిన హక్కుల మీద బాధ్యతగా వ్యవహరించడం లేదని విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతాంగం, కార్మికులు ఉమ్మడిగా ఫిబ్రవరి 16న గ్రామీణ సమ్మె నిర్వహిస్తున్న నేపథ్యంలో కార్మికులందరికీ కనీసవేతనాలు అమలు చేయాలని, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని, డిమాండ్స్ జయప్రదం కొరకు కార్మిక వర్గం అందరూ సిద్ధం కావాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులకున్న హక్కులను హరిస్తుందని ధరలు పెద్ద ఎత్తున పెంచుతుందని, మతం పేరుతో కార్మికుల మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం అంతా ఏకతాటి మీదకు వచ్చి ఆందోళన నిర్వహించాలని

సమావేశంలో సిఐటియు రాష్ట్ర నేత అజయ్ కుమార్

అన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై అంగన్‌వాడీలు చారిత్రాత్మకంగా పోరాటం నడిపారని అన్నారు. ప్రభుత్వం నాలుగేళ్లపాటు కార్మికులను రోడ్లమీదకి రాకుండా నిర్బంధాన్ని ప్రయోగించిందని, అయినప్పటికీ కార్మికులు ధైర్యంతో పోరాటంచేసి కొన్ని హక్కుల సాధించుకున్నారని అన్నారు. భవిషత్తులో పోరాటాల కొసం సిద్ధం చేయటం కోసం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో పల్లపట్ల ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వై మేరిమణి, అమర్తలురు ప్రాజెక్ట్ కె రమాదేవి, ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్, సీఐటీయు నాయకులు, అంగన్‌వాడి యూనియన్ నాయకులు ఎన్ కృష్ణకుమారి, ఉషారాణి, నిర్మలజ్యోతి, గృహలక్ష్మి, జ్యోతి, రజిని, కె ఆశీర్వాదం, కె రమేష్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

2వేల మందికిపైగా వైద్య సేవలు

ప్రజాశక్తి - బాపట్ల

వేగేశన ఫౌండేషన్ చైర్మన్, టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో రమేష్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక టౌన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 2వేల మందికిపైగా ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు నరేంద్ర వర్మ తెలిపారు. నిరుపేదల ఆరోగ్యానికి ఉచిత మెగా వైద్య శిబిరాలు దోహద పడతాయని అన్నారు. శిబిరంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఎల్ రామారావు, నరములు, వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్, స్త్రీల, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ భాను

వైద్య పరీక్షలు పర్యవేక్షిస్తున్న నరేంద్రవర్మ

తేజ, ఊపిరితిత్తులు, శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ బాల భాస్కరరావు, బిపి, షుగర్, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ సుభ, గ్యాస్, లివర్ సమస్యల వైద్య నిపుణులు డాక్టర్ లోకేష్, వైరస్ వ్యాధుల వైద్యనిపుణులు డాక్టర్ నీరేన్ వైద్యపరీక్షలు చేశారు.

జనసేన, టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అన్ని వర్గాల సంక్షేమం జనసేన, టిడిపితోనే సాధ్యపడుతుందని, వైసిపి పాలనలో అందరికి ఆర్థిక బారాలు పెరిగాయని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన జనసేన కార్యాలయాన్ని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు రియాజ్‌తో కలిసి అయన ఆదివారం ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన కార్యకర్తలు జనసేన నాయకులకు ఘన స్వగతం పలికారు. జనసేన మండల అధ్యక్ష, కార్యదర్శులు మందపాటి కిషోర్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యాలయం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రతి మండలలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు

మాట్లాడుతున్న జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ

చేసుకోవాలని సూచించారు. వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలోకి తీసుకెళ్లాలని అన్నారు. ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ అందరికి అందుబాటులో ఉన్నందున దానిని ఉపయోగించి జనసేన, టిడిపి మేనిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో జనసేన మండల నాయకులు ప్రేమ్ కుమార్, నాగరాజుపల్లి పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, ముప్పవరపు హనుమంతురావు, పి హనుమంతురావు, అవినాష్, ప్రవీణ్, రాయుడు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - వేటపాలెం

వాసవి క్లబ్ స్మార్ట్ నూతన కమిటీ ఎన్నిక అయ్యింది. ప్రెసిడెంట్ నూకల సాయి, కార్యదర్శి కొణిజేటి రంగనాథ్ గుప్త, కోశాధికారి పెనుగొండ విజయ్‌ని వాసవి క్లబ్స్ ఇంటర్నేషల్ వైస్ ప్రెసిడెంట్ కనమర్లపూడి హరిప్రసాద్ సమక్షంలో ఎన్నుకున్నారు. ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ దోగుపర్తి బాలకృష్ణ, చుండూరి సురేష్, వికెఎస్‌పి ఇన్చార్జి చేబ్రోలు సురేష్, రీజియన్ ఛైర్మన్ అనురాధ, జోన్ ఛైర్మన్ సతీష్, రామలింగం పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కమిటి సభ్యులు

జనసేనలో చేరిన పూండ్ల గ్రామ వాసులు

జనసేనలో చేరిక

ప్రజాశక్తి - బాపట్ల

మండలంలోని పూండ్ల గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు పలువురు జనసేన పార్టీలో చేరినట్లు జనసేన నాయకులు నామన వెంకట శివన్నారాయణ ఆదివారం తెలిపారు. టిడిపి, జనసేన పొత్తుతో రానున్న ఎన్నికల్లో అనూహ్యమైన మార్పులతో రాష్ట్రంలో సుపరిపాలన రాబోతుందన్న నమ్మకంతో జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతం కోసం అనునిత్యం పోరాడుతూ ఉంటామని అన్నారు. గ్రామానికి చెందిన చింతపల్లి చిరంజీవితోపాటు మరో 14 మందికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో మరింత మందిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ, మాడసాని బాలాజీ, ఆరమల్ల సుజిత్, గోగన ఆదిశేషు, కాటూరి రత్తయ్య పాల్గొన్నారు.

జోసెఫ్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళి

మాజీ సైనికోద్యోగి జోసెఫ్‌కు నివాళి

ప్రజాశక్తి - పంగులూరు

మాజీ సైనిక ఉద్యోగి, మాజీ ఎమ్మార్పీఎస్ నాయకుడు గంధం జోసెఫ్ అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. స్థానికంగా ఉన్న ఆయన స్వగృహంలో మృతదేహానికి పలువురు నివాళి అర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకుడిగా, కాంగ్రెస్ నాయకుడిగా జోసఫ్ చేసిన సేవలను కొనియాడారు. టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, దండోరా రాష్ట్ర అధ్యక్షులు జనరాజుపల్లి ఆంజనేయులు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడప మోహన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి నాగేశ్వరావు మాదిగ, గడ్డం ఏసుబాబు, జగన్, సురేష్, రామయ్య ఉన్నారు.

గేట్ పరీక్షకు హాజరౌతున్న విద్యార్థులు

గేట్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి -వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ ఆవరణలో గేట్ – 2024 పరీక్షలు శనివారం ప్రారంభమైనట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. టిసిఎస్ ఐయాన్ సెంటర్ నందు ఆన్లైన్లో ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. గేట్ పరీక్షలు బెంగులూరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పరీక్షకు మద్రాసు ఐఐటి నుండి ప్రొఫెసర్ ఎస్ మానవ్, జెఎ సురేష్ పరిశీలకులుగా వచ్చినట్లు తెలిపారు. ఈ గేట్ పరీక్షలు ఫిబ్రవరి నెల 3, 4తేదీలతోపాటు 10, 11తేదీల్లో నిర్వహిస్తారని తెలిపారు. 3న 153మందికి గాను 136మంది, 4న 99మందికి 79మంది, సాయంత్రం 113మందికి 95మంది హజరైనట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు, హాజరయ్యే విద్యార్థులకు తాగునీరు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు ఎం వేణుగోపాలరావు పరివేక్షణ అధికారిగా, ఎస్‌విడి అనిల్ కుమార్ ఉప్ప పరిరక్షణ అధికారిగా వ్యవహరించారని తెలిపారు.

కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 కేంద్ర బడ్జెట్‌తో ఆంధ్రప్రదేశ్ మరోసారి వంచనకు గురైందని, బడ్జెట్ వలన ఏపి పూర్తిగా అన్యాయానికి గురైందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి హనీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. గిద్దలూరు సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ గత పది ఏళ్ల విషాద భారతం కొనసాగింపుగానే ఉందని, బడ్జెట్ వలన 99 శాతం ప్రజలకు ఎలాంటి ఉపయోగం జరగబోదని, ఎరువులు, ఆహారంపై సబ్సిడీ తగ్గించారని, ఉపాధి హామీకి నిధుల కొరత, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఊసే లేదని, బడా కార్పొరేట్లకు వికాసం, సామాన్యులకు విషాదం మిగిల్చిందని, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను విపులీకరించారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తుల్ని అదాని, అంబానీలకు కట్టబెట్టడం, నిరుద్యోగం నిత్యావసర వస్తువుల ధరలు పెంపుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘన విజయం సాధించిందన్నారు. సాధారణ ప్యాసింజర్ రైళ్లు తగ్గించి వందే భారత్ రైళ్లు పేరుతో ప్రయాణాన్ని భారంగా మార్చారని అన్నారు. ప్రజలు ఇవన్నీ మర్చిపోవటం కోసం, ప్రజల్లో అసంతృప్తి పెరగకుండా ఉండడం కోసం అయోధ్య రామమందిరం పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని, ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతూ మతోన్మాద భావోద్రేకాలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది పొందాలనుకునే బిజెపి వైఖరిని లౌకికవాదులు, మేధావులు అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు డివిజన్ సిపిఎం నాయకులు తిరుపతిరావు, అవులయ్య, మహేశ్వరరావు, అల్లూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బీసీ నాయకులు

ప్రజాశక్తి-పొదిలి: మర్రిపూడి మండలంలోని మర్రిపూడి, జువ్విగుంట గ్రామాలకు చెందిన బీసీ (నాయీ బ్రాహ్మణ) కులసంఘాల నాయకులు, కార్యకర్తలు కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని ఆదివారం కలిసి సమస్యలపై చర్చించారు. అనంతరం నాయీ బ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయని పథకాల పోస్టరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చేరెడ్డి నరసారెడ్డి, మాజీ జడ్‌పిటిసి తుళ్లూరు నరసింహారావు, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు పాలూరి సత్యం, కొండపి నియోజకవర్గం నాయీ బ్రాహ్మణ సాధికార సారథి సభ్యులు కొనిదెన మోహన్ రావు, సురేష్ బాబు, పిచ్చయ్య, సత్యనారాయణ తిరుపాలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-కనిగిరి

పామూరు మండలం దాదిరెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ బద్వేపూడి శారమ్మ, మార్కు ఆధ్వర్యంలో వైసిపిని వీడి టీడీపీలో 40 కుటుంబాలు చేరాయి. పిసి పల్లి మండలం ముద్దపాడు పంచాయతీ ఉప సర్పంచ్ బండారు విష్ణు ఆధ్వర్యంలో వైసిపిని వీడి టీడీపీలో 17 కుటుంబాలు చేరాయి. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి టిడిపిలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ గెలుపునకు ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలు

ప్రజాశక్తి- సిఎస్ పురం రూరల్

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ రఫియా అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం సిఐటియు మండల అధ్యక్షుడు బక్క ఏసురత్నం అధ్యక్షతన సిఐటియు మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ రఫియా మాట్లాడుతూ కార్మికులు ఐక్యతతో పోరాడి సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ తిరుపతిరెడ్డి, ఇండ్ల రామలింగయ్య, బి జాకబ్ పాల్గొన్నారు.

ఆదరిస్తే అభివృద్ధి చేస్తా

మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు

హైదరాబాద్ జంట నగరాల్లోని గిద్దలూరు నియోజకవర్గ వాసులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేనల ఉమ్మడి అభ్యర్థి అయిన తనకు మద్దతు తెలియచేసి, ప్రతి ఒక్కరూ తనకు ఓటు వేయాలని, తనను ఆదరిస్తే గిద్దలూరు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానని తెలిపారు. గతంలో తాను గిద్దలూరు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని, రాబోయే ఎన్నికల్లో తనకు అండగా నిలిచి గిద్దలూరులో మరింత అభివృద్ధి జరిగేందుకు తోడ్పడాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ గిద్దలూరు నియోజకవర్గంలోని గ్రామాలలో కుటుంబ సభ్యులతో సహ తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దామెర్ల పవన్ కుమార్ యాదవ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, మారుతోట మహేష్, తమ్మిశెట్టి రామారావు, గిద్దలూరు నియోజకవర్గ వాసులు పాల్గొన్నారు.

కనిగిరిని అభివృద్ధి చేస్తా : డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి:

పదవిలో ఉన్నా లేకున్నా పదవితో నిమిత్తం లేకుండా వెనుకబడిన కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ తున్నానని కనిగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్లో హనుమంతునిపాడు మండలం టిడిపి శ్రేణుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కనిగిరి ప్రాంతం అభివృద్ధి చెందేలా సహకారం ఇస్తామని నారా చంద్ర బాబు నాయుడు, నారా లోకేష్ తనకు, ఈ ప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారని అన్నారు. చంద్రబాబు నాయుడుతోనే అభివృద్ధి సాధ్యమవు తుందని, ఆయనను ముఖ్యమంత్రి

మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

చేసుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్‌టిఆర్, ముప్పా రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

మనసు పెట్టి చదివితే మంచి మార్కులు

వెల్‌విషర్ శంకర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మనసు పెట్టి చదివితే పది పరీక్షలలో మంచి మార్కులు సాధించవచ్చని ప్రముఖ మనోవిజ్ఞాన, వ్యక్తిత్వ వికాస నిపుణులు వెల్‌విషర్ శంకర్ తెలియజేశారు. పివిఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పరీక్షా ప్రేరణ శిక్షణపై పదో తరగతి బాలికలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశీలనాత్మకంగా చదవాలని, తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పేటప్పుడు శ్రద్ధగా వినాలన్నారు. నేర్చుకున్న విషయాలను పరీక్షలలో నేర్పుగా సమర్థవంతంగా రాయాలని శంకర్ సూచించారు. ఈ

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న వెల్‌విషర్ శంకర్

కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు బి లక్ష్మీప్రసన్న, ఉపాధ్యాయులు డి మధు, డి జ్యోత్స్నదేవి, అలూమినీ సభ్యులు సుబ్బారావు, నరసింహాశాస్త్రి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల పోరాటం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

అంగన్వాడీ కార్యకర్తలు కలిసికట్టుగా చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అంగన్వాడీల సీనియర్ నాయకురాలు సిహెచ్ రఫియా, అనూరాధ అన్నారు. స్థానిక నారాయ ణస్వామి కాంప్లెక్స్‌లో ఆదివారం అంగన్వాడీ కార్యకర్తల మండల కమిటీ సమావేశం జరిగిం ది. సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తే ప్రభుత్వం బెదిరింపులకు దిగినా, ఎస్మా చట్టం ప్రయోగించినా, చివరకు ఉద్యోగాలు తీసేస్తామంటూ బెదిరింపులకు పాల్పడినా కార్యకర్తలు ధైర్యంగా ముందుకు సాగి ప్రభుత్వ మెడలు వంచి తమ డిమాండ్లను సాధించుకోవడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది అనురాధ, విజయమ్మ, అంకమ్మ, తిరుపతమ్మ, ఆదిలక్ష్మి, ప్రసూన, మెహెరూన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-కనిగిరి

జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఆయన సతీమణి డాక్టర్ ముక్కు కవిత ప్రారంభించారు. మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఈ కుట్టు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించి కుటుంబానికి ఆసరాగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవితను తెలుగు మహిళలు ఘనంగా సత్కరించారు. ఊహాశ్రీ, తెలుగు మహిళలు కరణం అరుణ, బొగ్గరపు శ్రీలత, షేక్ జహీరాబేగం, షేక్ వాజీదా, పార్వతి, తులసి, నారాయణమ్మ, దొరసాని, కరిముస్నీసా, వెంకటలక్ష్మి, అమ్ములు, సల్మా, ఫాతిమా, సుధ, దుర్గ, ధనలక్ష్మి, రవణపాల్గొన్నారు.

ప్రపంచ కేన్సర్ డే ర్యాలీ

అర్జున్ ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు,ర్యాలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రపంచ కేన్సర్‌డే సందర్భంగా బిఎంఆర్ అర్జున్ ఇన్‌ఫ్రా ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత మినీ స్టేడియం వద్ద నుంచి కలెక్టరేట్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేన్సర్ నిర్ధారణ పరీక్షలకు వివిధ డయాగ్నోస్టిక్ సెంటర్లు రాయితీపై అందిస్తున్న కూపన్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ కేన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు తీసుకునే ఆహారం, వాతావరణంలో మార్పులతోపాటు జీవన విధానంలో వచ్చే మార్పుల కారణంగా కేన్సర్ వస్తుందన్నారు. వ్యాధి సోకకముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. 2020 లెక్కల ప్రకారం కేన్సర్ సోకిన వారిలో 50

మాట్లాడుతున్న డాక్టర్ తిరుమలరావు

శాతం అవగాహన లేకపోవటం వల్ల మృత్యువాత పడుతున్నారన్నారు. 2040 నాటికి వ్యాధిగ్రస్తుల సంఖ్య 60 శాతం పెరిగే అవకాశం ఉందని గణాంకాలు చెబుతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ వైద్యులు డాక్టర్ బి తిరుమలరావు, అర్జున్ ఇన్‌ఫ్రా అధిపతులు బొమ్మిశెట్టి శంకరరావు, బొమ్మిశెట్టి అర్జున్, హెచ్‌సిజి ఎంఎస్‌ఆర్ కేన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు డాక్టర్ రఘునాథ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రమణారెడ్డి, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ప్రతిభ, శ్రీగురుదత్త వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పేర్నమిట్ట క్యాంపస్‌లో శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల 42వ, శ్రీ గురుదత్త ఉన్నత పాఠశాల 17వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంటర్మీడియట్ బోర్డు ఆర్‌జెడి సుబ్బారావు, ఎయిమ్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్, రామలింగేశ్వరరావు (శ్రీప్రతిభ పూర్వ విద్యార్థి), వెంకటరమణ వైద్యసంస్థల అధినేత డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి, డాక్టర్ చిడితోటి జీవన్, అడ్వకేట్ పంగులూరి గోవిందయ్య, విశ్రాంత ఎఎస్‌పి సుంకర సాయిబాబా, గుర్రం రవికుమార్ (వ్యక్తిత్వ వికాసం శిక్షకులు), క్విస్ విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ నిడమానూరి కళ్యాణ్ చక్రవర్తి, శ్రీ ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఇఒ నల్లూరి జయప్రకాష్ నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ కళాశాల అధినేత

మాట్లాడుతున్న నల్లూరి వెంకటేశ్వర్లు

నల్లూరి వెంకటేశ్వర్లు కేకును కోసి పంపిణీ చేశారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు రవికుమార్ మాట్లాడుతూ 42 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కారణమైన సంస్థ శ్రీ ప్రతిభ విద్యాసంస్థలకు 42వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా కళాశాల, పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. తద్వారా ఇంటర్మీడియట్,

విద్యార్థినుల సాంప్రదాయ నృత్య ప్రదర్శన

పదో తరగతిలో రాష్ట్రస్థాయిలో మార్కులు, ర్యాంకులు సాధిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ, జానపద, వెస్ట్రన్ గీతాలకు ప్రదర్శించిన నృత్యా లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో విద్యాసంస్థల వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సిఇఒ నల్లూరి జయప్రకాశ్ నారాయణ, వలేటి తిరుపతయ్య, పాలడుగు నాగరాజు, కళాశాల డీన్ రవిచంద్ర, ప్రిన్సిపల్ ఎ గోపినాథ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

జేడీ శీలంకు వినతి పత్రం అందిస్తున్న రాజేష్

కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నా

ప్రజాశక్తి - బాపట్ల

రానున్న ఎన్నికల్లో బాపట్ల అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా సీటు ఆశిస్తున్నట్లు కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు పఠాన్ రాజేష్ ఆదివారం విలేకరులకు తెలిపారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 7న బాపట్ల రానున్న నేపథ్యంలో రోడ్ షో ఏర్పాట్లపై సన్నాహక సమావేశానికి శనివారం బాపట్ల విచ్చేసిన కేంద్ర మాజీ మంత్రి జెడి శీలంకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. జిల్లాలో బాపట్ల నుండి కాంగ్రెస్ సీటు ఆశిస్తూ మొట్ట మొదటిసారిగా దరఖాస్తు అందజేశానని తెలిపారు. రాబోయే రోజుల్లో బాపట్ల జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని పఠాన్ రాజేష్ వెల్లడించారు. కేంద్రంలో బిజెపి విధానాలకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో మైనారిటీలు కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు, నాయకురాలు రేణుక, దేవరాజు, రోశయ్య పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవి

ఎమ్మెల్యే గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని పలువురు టిడిపి కార్యకర్తలను ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆదివారం కలిసి పరామర్శించారు. రామకూరు గ్రామంలో గోకనకొండ చంద్రశేఖర్ ఊపిరి తిత్తుల సమస్యతో అనారోగ్యం బారినపడడటంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు. చింతకాయల కోటయ్య కాలు శస్త్రచికిత్స చేయించుకోగా ఆయను పరామర్శించారు. గ్రామానికి చెందిన వెంపరాల సాంబయ్య, కొల్లూరి రామ కోటేశ్వరరావు, రాయిని సీతారావమ్మ ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి సీతారావమ్మ, ముప్పవరంలో తాళ్లూరు శివ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కల్లూరి భూలక్ష్మీ, పెనుబోతు పేరయ్య కాలి శస్త్రచికిత్స చేయించుకోగా వారిని పరామర్శించారు. మాలెంపాటి అంజనేయులు ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, పంచాయతీ ఉపసర్పంచ్ పెదవల్లి అశోక్, మాజీ సర్పంచ్ మానం సుబ్బారావు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

చెరుకుపల్లి : మండలంలోని ఆరుంబాక పంచాయతీలోని ఏమినేని వారిపాలెం గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసరావు కుటుంబానికి రూ.2.5లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆదివారం అందజేశారు. కాలు శస్త్ర చికిత్స నిమిత్తం గతంలో దరఖాస్తు చేసుకోగా ఆదివారం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

రేపల్లె : పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. తన కార్యాలయంలో బాధితులకు సిఎం సహాయనిది చెక్కులను ఆదివారం అందజేశారు. మండలంలోని ఆరుంబాక పంచాయతీ యేమినేని వారిపాలెంకు చెందిన దాసరి శ్రీనివాసరావు కాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ.2.5లక్షల చెక్కును, రేపల్లె మండలం లంకెవాని దిబ్బ గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ యాకోబు రాజేష్‌కు కరెంటు షాక్ వలన గాయపడిన చేతి శస్త్ర చికిత్స కోసం రూ.2.5లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా ఉండాలని కోరారు.

త్వరిగతిన రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

బాపట్ల ఆర్‌డిఓ గంధం రవీందర్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

జగనన్న నవరత్నాల్లో భాగంగా ఇళ్ల స్థలాల పట్టాదారులకు ప్రభుత్వం చేపట్టిన ఇళ్ళ రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని బాపట్ల ఆర్డీఓ గంధం రవీందర్ అధికారులను ఆదేశించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఎంపీడీఓ గోరికపూడి నితిన్‌తో కలిసి ఆదివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పట్టా ఇచ్చిన ప్రతి లబ్ధిదారునికి సంబంధిత సచివాలయంలోనే ఉచితంగా రిజిస్ట్రేషన్ పూర్తిచేస్తారని అన్నారు. విఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు లబ్దిదారులకు అవగాహన కల్పించి అందరికి పత్రాలు అందించాలని సూచించారు. మండలంలో 1646మంది లబ్ధిదారులు ఉండగా ఇప్పటివరకు 322మందికి ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు అందె శివశ్రీను, పంచాయతీ కార్యదర్శులు తన్నీరు శ్రీనివాసరావు, షేక్ మీరావలి, వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి గడ్డం మస్తాన్ వలి, హర్షవర్ధన్, మణికంఠ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలిస్తున్న ఆర్డీఓ రవీందర్

యద్దనపూడి : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జరుగుతున్న జగనన్న ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్లను ఆర్‌డిఓ రవీంద్ర ఆదివారం పరిశీలించారు. నవరత్నాలు, పేదలందరికి ఇల్లు కార్యక్రమంలో ఇచ్చిన పట్టాలకు ప్రభుత్వం ఉచితంగా రిజిస్టేషన్ చేస్తున్న విధానాన్ని పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దారు విష్ణు ప్రసాద్, విఆర్ఓ శేషుబాబు, కార్యాలయ సింబ్బది పాల్గొన్నారు.

అక్రమ కేసులు దారుణం : టిడిపి

ప్రజాశక్తి - పర్చూరు

సిఎం వైఎస్ జగన్ ఎన్నికుట్రలు చేసినా పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గెలుపుని ఆపడం అసాధ్యమని టిడిపి బాపట్ల పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీను అన్నారు. స్థానిక టిడిపి ఆఫీసులో ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఎంఎల్ఎ ఏలూరితోపాటు టిడిపి నాయకులపై అక్రమ కేసులు, అరెస్టులను ఖండించారు. కొద్ది రోజుల క్రితం కర్రలు, కారం ప్యాకెట్లతో వైసిపి గూండాలు మైనింగ్ అధికారులతో కలిసి మార్టూరు గ్రానైట్ పరిశ్రమల్లో తనిఖీలకు వచ్చారని, దానిని అడ్డుకొని ప్రశ్నించిన ఎమ్మెల్యే ఏలూరితో పాటు టిడిపి నాయకులు, ఫ్యాక్టరీ యజమానులపై అక్రమ కేసులూ బనాయించి అరెస్ట్ చేయటం వైసిపి ప్రభుత్వానికే చెల్లుబాటవుతుందని అన్నారు. వైసిపి గూండాలను వదిలేసి పిర్యాదు చేయటానికి వచ్చిన టిడిపి నాయకులపై కేసులు పెట్టడం అన్యాయం అన్నారు. అక్రమ కేసులతో ఎమ్మెల్యే ఏలూరి ప్రతిష్టను తగ్గించలేరని అన్నారు. ఆయనపై అవినీతి ఆరోపణలు చేయటం సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి నేతల కనుసన్నల్లోనే అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. ఎప్పుడూ లేని విధంగా నియోజకవర్గంలో సహజవనరులైన ఇసుక, మట్టిని, గ్రానైట్ దోచేస్తు రూ.కోట్లు దోచుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యే ఏలూరిని ప్రజాక్షేత్రంలో ఎదుర్కొన లేకనే జగన్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా పర్చూరు అభివృద్ధి ప్రదాత ఏలూరి గెలుపును ఆపడం అసాధ్యం అన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధించటం ఖాయమని అన్నారు. వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వచ్చేది తెలుగుదేశం - జనాసేన ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాసరావు, మీడియా కోఆర్డినేటర్ ఇండ్ల శ్రీనివాసరావు, పాలపర్తి శ్రీను, పొన్నరుసు వెంకటేశ్వర్లు, లింగేశ్వరరావు, చెంచమ్మ, పేరం శోభన్, పెరం శ్రీను, పొట్లూరి శ్రీను, కోటి, బాబు, నాగేశ్వరమమ, పోతురాజు, పూనురి ఆంజనేయులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో తిరుమలశెట్టి శ్రీను

డాక్టర్ దేవపాలనకు సాహిత్య పురస్కారం

ప్రజాశక్తి - అద్దంకి

పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ సాహిత్య పురస్కార సభకు లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సభలో పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ డాక్టర్ యు దేవపాలన కావ్యాలు నేటి యువ రచయితలకు స్ఫూర్తి దాయకాలని అన్నారు. మట్టిని, కర్షకుణ్ణి, కార్మికున్ని వస్తువులుగా తీసుకుని అభ్యుదయ భావాలతో చక్కని, చిక్కని కవిత్వాన్ని తన కావ్యాల్లో అందించారని అన్నారు. వామరాజు వేంకటేశ్వరరావు సభాహ్వానం చేశారు. ఓరుగంటి శ్రీనివాసరావు సన్మాన గ్రహీతను పరిచయం చేశారు. పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలను కొండకావూరి కుమార్ వివరించారు. డాక్టర్ దేవపాలన వ్రాసిన వేటకొడవలి, వేదనా విపంచి, బ్రతుకుబాట, జ్ఞానపథం, చందలూరి చరిత్ర పుస్తకాలపై శ్రీమాన్ నారాయణం బాలసుబ్రహ్మణ్యం, డివిఎం సత్యనారాయణ, వారణాసి రఘురామశర్మ, లక్కరాజు శ్రీనివాసరావు, ఇలపావులూరి శేషతల్ప శాయి ప్రసంగించారు. జానపద కళలకు జైకొట్టిన సాహితీకారుడు, పల్లె పాటకు పట్టం కట్టిన కవి, అన్నం పెళ్ళను నోటికి అందించిన అన్నదాతకు పెద్ద పీట వేసిన కర్షక పక్షపాతి దేవపాలన అని వక్తలు కొనియాడారు. దేవపాలన విద్యా రంగ సేవలను గూర్చి మాట్లాడుతూ మంచి అధ్యాపకుడే కాదు, గొప్ప నిర్వాహకుడని, మానవతావాదని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత ఇప్పగుంట మల్లికార్జునరావు అభినందించారు. పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ సాహిత్య పురస్కార ద్రవ్యం రూ.5వేల నగదు, పట్టువస్త్రాలు, జ్ఞాపికను పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ అందచేశారు. సాహితీ మిత్ర మండలి కార్యవర్గం గజమాలతో ఘనంగా సన్మానించారు. కెవి పోలిరెడ్డి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో మలాది శ్రీనివాసరావు, వామరాజు వెంకటేశ్వర్లు, ఓరుగంటి ప్రసాదరావు, లక్కరాజు విశ్వమోహన్, కొండకావూరి కుమార్, ఓరుగంటి శ్రీనివాసరావు, మిట్టా కామేశ్వరశర్మ, అద్దంకి లెవీప్రసాదు, కోలలపూడి శ్రీనివాసరావు, కుందా సుబ్బారావు, గోపినాథం హరనాథ్, కూరపాటి రామకోటేశ్వరరావు, పసుపులేటి ఆంజనేయులు, అళహరి హరిబాబు, పిఎల్‌వి నరసింహారావు, పిసిహెచ్ కోటయ్య, డాక్టర్ సిహెచ్ ఫణీంద్రబాబు, సందిరెడ్డి వెంకటేశ్వర్లు, కోరె సురేంద్రబాబు, ఊటుకూరి రామకోటేశ్వరరావు, మారం కోటేశ్వరరావు, ఆర్‌వి రాఘవరావు, ధేనువకొండ సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాదు, లైబ్రేరియన్ సుగుణరావు, నర్రా శ్రీలక్ష్మి, కె రామ్మోహనరావు, పొడపాటి కృష్ణ పాల్గొన్నారు.

సాహిత్య పురష్కారం అందజేస్తున్న ట్రస్టు ప్రతినిధులు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - చీరాల

టిపీడబ్ల్యూ మండల అధ్యక్షులు ధోని కనకరాజు ఆధ్వర్యంలో వాడరేవు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య సమక్షంలో టిడిపిలో చేరారు. పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ టిడిపి పరిపాలనలో మత్స్యకారులకు అనేక సంక్షేమ పదకాలు చేపట్టారని అన్నారు. బోట్లు, వలలు, ఇంజన్లు, ఐస్ బాక్సులు, దిక్సూచులు 75శాతం సబ్సిడీతో మత్స్యకారులకు ఇచ్చి ఆదుకున్నారని అన్నారు. నేడు 40శాతంకు సబ్సిడీ కుదించి అవినీతికి పాల్పడుతూ నాణ్యత లేని పరికరాలు ఇస్తున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వంలోనే తమకు అన్ని విధాల నాణ్యమైన పరికరాలు అందాయని అన్నారు. తాము టిడిపికి అండగా ఉండదల్చుకున్నట్లు తెలిపారు.

నకిలీ రశీదు

డబ్బు ఇస్తేనే సంతలో అమ్మకాలు

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని రాంనగర్ మార్కెట్ యార్డ్ ఆవరణలో గత పదేళ్లుగా అన్నగారి సంతలో రైతులు పండించిన పంటలను దళారీ వ్యవస్థకు స్వస్తి చెప్పి నేరుగా ఆదివారం సంత నిర్వహిస్తున్న విషయం తెలిసినదే. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా యధావిధిగా సంత నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో అధికార వైసిపికి ఇంచార్జి మారడంతో ఒక్కసారిగా అధికార పార్టీ నాయకుని అండదండలతో నాయకులు ఆదివారం సంతలో డబ్బులు ఇస్తున్నారు. రైతులు పండించిన పంటలను అమ్ముకోవాలంటే సంతకు శిస్తు రుసుం చెల్లించాలని హుకుంను జారీ చేసి వసూళ్ల చేస్తున్నారు. యధా విధిగా మార్కెట్ యార్డుకు తమ కూరగాయలను అమ్మకాలు జరుపుకోవడానికి వచ్చిన రైతులను బెదిరించినట్లు అధికార పార్టీ నాయకులు మాట్లాడడంతో రైతులు చేసేదేమి లేక రుసుం చెల్లించక తప్పని పరిస్థితి నెలకొన్నది. ఈ దోపిడీ వ్యవస్థను అధికార పార్టీ మానుకోవాలని రైతులు కోరుతున్నారు.

పనిచేయని సర్వర్ నిలిచిన రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-శింగరాయకొండ

జగనన్న కాలనీలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్ చేస్తామని అధికారులు చెప్పడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద లబ్ధిదారులు భారీ సంఖ్య తరలివచ్చారు. సర్వర్ పనిచేయక పోవడంతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ మహిళలు సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఎదురు చూశారు. సర్వర్ పని చేయని కారణంగా ఒక్క రిజిస్ట్రేషన్ కూడా కాలేదు. జగనన్న కాలనీలో ఇచ్చిన పట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించింది ఈ రిజిస్ట్రేషన్ పక్రియ వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. దీంతో సచివాలయ అధికారులు రిజిస్ట్రేషన్ కోసం కసరత్తు ప్రారంభించారు. సర్వర్ పూర్తిస్థాయిలో పనిచేయకపోవడంతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇన్‌ఛార్జి తహశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు, ఆర్ఐ ప్రవీణ్ పర్యవేక్షణలో విఆర్‌ఓలు తమ పరిధిలోని సచివాలయంలో ఉండి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. సర్వర్ పని చేయకపోవడంతో అటు అధికారులు ఇటు లబ్ధిదారులు ఆందోళనకు గురయ్యారు. శింగరాయకొండలోని నాలుగు సచివాలయాలు, సోమరాజు పల్లి సచివాలయ పరిధిలోని లబ్ధిదారులు ఊళ్ల పాలెం రోడ్డు లోని జగనన్న లే అవుట్ వద్ద పట్టాలు ఇచ్చారు. 1,734 మందికి రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. సెలవు రోజైన ఆదివారం కూడా రిజిస్ట్రేషన్ చేసేందుకు అధికారులు వచ్చినప్పటికీ సర్వర్ పని చేయక పోవడం వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చివరకూ లబ్ధిదారులు నిరాశతో వెనుదిరిగారు.

ప్రజాశక్తి

7

సోమవారం 5 ఫిబ్రవరి 2024

ఏడాదిగా జీతాలు లేవు

ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఆవేదన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతిలో లభించే ఆకులు, అలములతో కషాయాలు తయారు చేసుకుని వ్యవసాయానికి వినియోగిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు అవగాహన కల్పించే ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఏడాది కాలంగా జీతాలు రావడంలేదు. ఈ రంగంలో పనిచేసే సిబ్బందిని మండల సమైక్యకు అనుబంధంగా డ్వాక్రా మహిళలతో పనులు చేపడుతూ ఉంటారు. వీరు 2008నుండి ఎన్‌పిఎం కింద పదేళ్లపాటు పని చేసి 2018నుండి జెడ్‌బిఎన్‌ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) కింద పనిచేస్తున్నారు. వీరిలో ఎల్1, ఎల్2, ఎల్3, ఎంటి (మాస్టర్ ట్రైనర్)గా పనిచేస్తున్నారు. వీరిని ఒక మండలం నుండి మరొక మండలానికి బదిలీ చేశారు. వీరికి అందించే వేతనం ఆయా క్యాటగిరీని బట్టి రూ.9వేల నుండి రూ.22వేల వరకు ఉంటుంది. వీరు స్థానిక మండలంలో పనిచేస్తే ఒక జీతం పక్క మండలానికి వెళ్లి పని చేస్తే మరో రకంగా వేతనం ఉంటుంది. పక్క మండలానికి వెళ్లి ప్రతిరోజు పనిచేయడానికి రోజుకు రూ.రెండు నుండి రూ.మూడు వందల వరకు రవాణా, భోజన వసతి ఖర్చులు అవుతూ ఉంటాయి. ప్రతిరోజు వీరు పని చేసే మండలంలో ఏదో గ్రామానికి వెళ్లి అక్కడ ఉన్న ఐకెపి సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి వివిధ రకాల పంటల సాగు రైతులు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పిస్తూ ఉంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కొనసాగే ఈ ప్రాజెక్టులో పనిచేసే వందలాదిమంది సిబ్బందికి ఏడాదికాలంగా వేతనాలు లేకపోతే ఏ విధంగా పనిచేయాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాపట్ల జిల్లాలోని సుమారు 600మందికిపైగా ప్రకృతి వ్యవసాయం రంగంలో పనిచేస్తూ వేతనాలకు దూరమయ్యామని వాపోతున్నారు.

కషాయాలు తయారు చేస్తున్న వ్యవసాయ సిబ్బంది (ఫైల్)

పనిచేయలేక పోతే మానేయండని బెదిరింపులు

వేతనాలు వచ్చేనాటికి వస్తాయి. అయినప్పటికీ మీకు అప్పగించిన పనిని తూచా తప్పకుండా పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుండి ఒత్తిడికి లోనవుతున్నామంటూ సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇదే రంగంలో పనిచేస్తున్న తమకు సకాలంలో వేతనాలు ఇవ్వకపోగా జీతాలు అడిగితే పనిచేస్తే చేయండి, ఇష్టం లేకపోతే మానేయండి అంటూ అధికారుల నుండి ఒత్తిడి పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు లేకుండా తాము పక్క మండలానికి ప్రతిరోజు అప్పులు చేసి ప్రయాణ ఖర్చులు పెట్టుకోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఒక్కో కుటుంబం వేతనాలు అందకపోవటంతో పస్తులు కూడా ఉంటున్న సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భట్టిప్రోలు మండలంలో సుమారు 25మంది వరకు ఉన్నారు. వేతనం లేకుండా ఏ విధంగా పని చేయాలంటూ అడిగిన పాపానికి ఇటీవల గుర్రం శ్రీనివాసరావు అనే ఎల్1ను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నిర్దాక్షిణ్యంగా, బలవంతంగా రాజీనామా చేయించిన ఘటన జరిగినట్లు సిబ్బంది వివరిస్తున్నారు.

వ్యవసాయ రంగంపై చిత్తశుద్ధి ఇదేనా?

ప్రస్తుత వైసిపి పాలనలో వ్యవసాయ రంగం పట్ల చిత్తశుద్ధి లోపించి పని భారం పెరగటం, వేతనాలు సకాలంలో అందకపోవటం వంటి కారణాలతో వ్యవసాయ రంగంలో పనిచేసే సిబ్బంది ఒత్తిడికిలోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం రబీకి మాగాణి భూముల్లో మినుము, పెసర, మొక్కజొన్న వంటి పంటలు సాగు చేసి ఉండగా దీనిలో అంతర పంటలు వేయించాలని జిల్లా అధికారులు వత్తిడి చేస్తున్నారని, ప్రస్తుతం ఈ విధానం సాధ్యపడదని చెప్పినప్పటికీ మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నారని వాపోతున్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అవుతూనే ఉంటాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం సిబ్బందికి అందించాల్సిన వేతనాలు మాత్రం జమ చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు రావాల్సిన బకాయిలు అందజేసి, ప్రతినిలా వేతనాలు అందే విధంగా చూడాలని, ఉన్నతాధికారుల నుండి పని ఒత్తిడి తగ్గించాలని కోరుతున్నారు.

క్యాన్సర్ అవగాహన సదస్సులో డాక్టర్ చాపరాల శివాని

కేన్సర్‌పై అవగాహన తప్పనిసరి

ప్రజాశక్తి - చీరాల

క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ శివానీ చాపరాల అన్నారు. ప్రపంచ కాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాణహిత హాస్పిటల్‌లో కాన్సర్‌పై ఉచిత అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చీరాలలో క్యాన్సర్ హాస్పిటల్ లేకపోవడంతో ఇక్కడి వారు గుంటూరు, విజయవాడ, హైదరాబాద్ వెళ్లవలసి వచ్చేదని అన్నారు. కానీ ఇప్పుడు ఆ అవసరం లేకుండా తామే కాన్సర్ వైద్యం కోసం హాస్పిటల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జి పృధ్వి, గైనకాలజిస్ట్ షణ్ముఖి శ్రీ, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాపట్ల : సమతుల ఆహార నియమాలు పాటిస్తూ జీవనశైలి మార్పులతో క్యాన్సర్‌ను అదుపు చేయొచ్చని డాక్టర్ కొట్నీస్ జయంతి పురస్కార గ్రహీత ఎస్ శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన క్యాన్సర్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సదస్సుకు కె శ్రీహరిరావు అధ్యక్షత వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికీ, క్యాన్సర్ నివారణకు క్షారదేహ తత్వ ఆహారం ప్రధానమని అన్నారు. ఆల్కలైన్ (క్షార తత్వ), ఎసిడిక్ (ఆమ్లతత్వ) సమతుల ఆహారంతో క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు దరికిచేరవని అన్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి వీరబ్రహ్మం, జివిసి సుబ్రహ్మణ్యం, బాబురావు, సింగారావు, జి శాంతారామ్, హరిప్రసాదరావు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ ఎస్ శ్రీనివాస్

'ఆసరా'తో మహిళలకు ఆర్థిక భరోసా

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి - రేపల్లె

మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అసరా పథకాన్ని అమలు చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు చెప్పారు. పట్టణంలోని శ్రీ సీత రామయోగిని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా 4వ విడత పంపిణీలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ఆశయంగా సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లారని చెప్పరు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఆసరా పథకం ద్వారా ఆర్థిక సహకారం అందించటమే లక్ష్యం అన్నారు. మండలంలో ఆసరా 4వ విడత సందర్బంగా అర్హులైన 1309మహిళలకు రూ.10.83కోట్ల చెక్కును అందజేశారు. రానున్న ఎన్నికల్లో సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి ఇంచార్జీ డాక్టర్ గణేష్, వైసిపి రూరల్ అధ్యక్షుడు గాదె వెంకయ్యబాబు, గడ్డం రాధకృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆసరా చెక్కు అందజేస్తున్న మోపిదేవి

పోరాటాలతో సమస్యల పరిష్కారం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందర్

ప్రజాశక్తి - చీరాల

ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆ దిశగా అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేవరకు పోరాటాలు కొనసాగించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందర్ అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో అంగన్‌వాడి యూనియన్ వేటపాలెం, ఇంకోలు, బాపట్ల, పర్చూరు ప్రాజెక్టుల కొత్త కార్యకర్తలకు వర్తమాన రాజకీయ పరిస్థితులు, సిఐటియు విశిష్టతపై శిక్షణ తరగతులు ఆదివారం నిర్వహించారు. తరగతుల్ఓల ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి కార్యకర్తలను ఉద్యోగులుగా గుర్తించేవరకు పోరాటాలు కొనసాగించాలని కోరారు. సిఐటియు అధ్యక్షులు ఎన్ బాబురావు మాట్లాడుతూ అంగన్‌వాడీలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉద్యోగ భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందని అన్నారు. అంగన్‌వాడీ యూనియన్ రానున్న కాలంలో మరింత ఐక్యంగా ముందుకు సాగాలని చెప్పారు. కార్యక్రమాల్లో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం వసంతరావు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎలిజిబెత్, అనిత, బ్యుల పాల్గొన్నారు.

సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందర్

వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పేదల పక్షపాతి వంగవీటి మోహనరంగా అని, ఆయన బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలు అమూల్యమైనవని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. రంగ సేవలు ఆదర్శమని అన్నారు. చెరుకుపల్లి కొత్తపేట జాతీయ రహదారిపై వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ ఆదివారం చేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు వైసిపి ఇన్చార్జి డాక్టర్ గణేష్, చెరుకుపల్లి ఎంపీపీ రత్న ప్రసాద్, నగరం ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య, పైనం ఏడు కొండలరెడ్డి, ప్రసాదం వాసుదేవా, బండారు రామారావు, కేసనశెట్టి రమా శాంతాదేవి పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి ముస్లిం నాయకులు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - చుండూరు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో వైసీపీకి చెందిన 25ముస్లిం కుటుంబాలు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకున్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటు పడటమే కాకుండా ముస్లింలకు సంక్షేమం దూరమైందని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు టిడిపితోనే సాధ్యమవుతుందని భావించి టిడిపిలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగు చెందిన ముస్లింలు టిడిపిలో చేరటం ఆనందంగా ఉందన్నారు. బాబు షఉరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి చేపట్టనున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాలు బాగుపడతాయని అన్నారు.

మృత దేహానికి పూలమాల వేస్తున్న కనగాల మధు

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని గొరిగిపూడి గ్రామం వద్ద కరకట్టపై ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. కొల్లూరు మండలం జోలపాలెం పంచాయతీలోని గుంటూరు గూడెం గ్రామానికి చెందిన గురిందపల్లి స్వామియేలు (38) అనే వ్యక్తి వ్యవసాయ కూలి పని చేసుకునే యువకుడు. శనివారం సాయంత్రం తన ద్విచక్ర వాహనాన్ని రిపేర్ చేయించుకునేందుకు రేపల్లె వెళ్లాడు. రిపేరు పూర్తి చేసుకుని సాయంత్రం సుమారు 6గంటల సమయంలో తిరిగి స్వగ్రామంకు వస్తుండగా ఓలేరు వద్దకు రాగానే వంతెనపై నుండి కరకట్టవైపుగా గోరిగపూడి సమీపానికి రాగానే గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది. దీంతో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ఎవ్వరూ గుర్తించలేదు. ఆదివారం ఉదయం వరకు పడిన చోటే ఉండిపోయాడు. కుటుంబ సభ్యులు ఫోన్ చేస్తున్నప్పటికీ ఫోను రింగ్ అవుతుంది తప్ప ఫోన్ ఎత్తకపోవడంతో కంగారుపడ్డారు. ఉదయం 6గంటల సమయంలో ఫోను రింగ్ అవుతుండగా అటుగా వెళుతున్న కొందరు వ్యక్తులు ఫోన్ రింగు కావటాన్ని గమనించి చూడగా వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండటాన్ని గుర్తించి రింగ్ అవుతున్న ఫోన్‌ను లిఫ్ట్ చేసి సమాచారం కుటుంబ సభ్యులకు అందించారు. దీంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే కొనఊపిరితో ఉన్న యువకున్ని 108వాహనం ద్వారా తెనాలి వైద్యశాలకు తరలిస్తుండగా వెల్లటూరు సమీపనికి రాగానే మృతి చెందినట్టు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. దీంతో మృతదేహాన్ని వెల్లటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోలీసులకు సమాచారం అందించగా హెడ్ కానిస్టేబుల్ ఎస్ నాగరాజు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భార్య స్వరూప రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు నాగరాజు తెలిపారు. మృతుడికి భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, కొల్లూరు మాజీ ఎంపీపీ కనగాల మధుసూదన్ ప్రసాద్ పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. మృతుల కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం ఊళ్ళపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లెపాలెం గ్రామానికి 10 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో శింగోతు సుబ్బారావు, వల్లభూని.రాజు, వల్లభుని యానాది, గొల్లపోతు బాబులు, గొల్లపోతు హరిచ్చంద్ర రావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాయిరెడ్డి మురళి, కానాల బాలాజీ, నూతలపాటి చైతన్య, కొక్కిలిగడ్డ శ్రీనివాసులు, వల్లభుని వెంకటేశ్వర్లు, విశ్వనాథపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన మంద లింగరాజు మాజీ మంత్రి జేడీ శీలం, కాంగ్రెస్ పార్టీ బాపట్ల ఇన్‌ఛార్జి గంట అంజిబాబు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పసుమర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ చేరారు. వారికి జేడీ శీలం కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ పటిష్టతకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మద్దిపాడు

మద్దిపాడు మండలం రాచవారిపాలెంలో ఇటీవల ట్రాక్టర్ బోల్తా కొట్టిన మృతి చెందిన శోభారాణి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పసుమర్తి సుధాకర్ ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను సుధాకర్ ఆదివారం పరామర్శించారు. ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అండగా ఉంటానని సుధాకర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు పులిపాటి రాఘవులు, మండల నాయకులు సట్టి వసంత రాయుడు, నట్టే సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

క్యాంపు కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివద్ధి శాఖ మంత్రి , వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శింగరాయకొండలో తన క్యాంపు కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఆర్‌టిసి బస్టాండ్ వెనుక బజారులో ఓ భవనాన్ని అద్దెకు తీసుకొని అందులో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గ పరిధిలోని 6 మండలాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

32 మందికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలో స్వచ్ఛంద సంస్థ మన ఊరి ఆరోగ్య వికాసం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు దేవి ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ కంకణాల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో 32 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ షుగర్, బిసి, థైరాయిడ్ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొక్కిసం సుబ్బారావు, రావెళ్ల చెంచయ్య, వీరమోసు మస్తానరావు, మానికొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి-కొత్తపట్నం

ప్రకాశాన్ని వెనుకబడిన జిల్లాగా గుర్తించి, జిల్లా అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో పట్టపు ప్రకాశం అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ఏర్పడి 54 ఏళ్లు పూర్తయినట్లు తెలిపారు. అయినప్పటికీ అభివద్ధిలో జిల్లా వెనుకబడిపోయిందన్నారు. విభజన చట్టంలో వెనుకబడిన జిల్లాగా ఉన్న ప్రకాశాన్ని వెనుకబడిన జిల్లాలో జాబితాలో చేర్చి కుందేలు కండ తరహా ప్యాకేజీ ప్రకటించకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లా అభివద్ధి గురించి పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. వ్యవసాయ,పారిశ్రామిక ,విద్య, వైద్యం ,మౌలిక రంగాల్లో అనేక సూచికల్లో ప్రకాశం జిల్లా తీవ్రంగా వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు ,తాగునీరు లేక జిల్లా ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు.

మాట్లాడుతున్న జివి. కొండారెడ్డి

బడ్జెట్ రూపకల్పన జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ,స్థానిక మంత్రి జిల్లా ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని కలిసి ప్రకాశం జిల్లా అభివద్ధికి ఇచ్చిన హామీల అమలుకు నిధులు రాబట్టాలని సూచించారు. సిపిఎం మండల కార్యదర్శి ఎస్. స్వామి రెడ్డి మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ చట్టం పనులు వెంటనే ప్రారంభించాన్నారు. కొత్తపట్నంలో రోడ్ల విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపి వారి ఉపాధిని కాపాడాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

కల్తీ ఆహారంపై జాగ్రత్తలు అవసరం

- ఆహార పదార్థాలలో రంగులు నిషేధం
- అవగాహన కార్యక్రమాలు
- కల్తీ ఆహార నియంత్రణ

జిల్లా అధికారి గరికపాటి ప్రభాకరరావు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముఖాముఖి

కల్తీ ఆహారం తీసుకోవడం ద్వారా ప్రజలు రోగాలు కొని తెచ్చుకుంటున్నట్లు కల్తీ ఆహార నియంత్రణ జిల్లా అధికారి గరికపాటి ప్రభాకరరావు తెలిపారు. సమాజం వేగంగా అభివద్ధి చెందుతుండడంతో అంతే వేగంగా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు జరుగుతున్నాయన్నారు. హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, కిరాణా షాపులలో కల్తీ యథేచ్ఛగా జరుగుతుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా తగు జాగ్రత్తలు పాటించకుంటే ఆస్మా, కేన్సర్ లాంటి రోగాలకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వాలు అనేక చట్టాలు చేసినా కల్తీ సర్వసాధారణ మవుతుందన్నారు. కల్తీ ఆహార పదార్థల నియంత్రణకు జిల్లా చేపడుతున్న చర్యలు గురించి ప్రభాకరరావు ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆయన మాటాల్లోనే....

ఆహార పదార్థాలలో కల్తీని నిర్ధారించడం ఇలా..

కల్తీ ఆహారం నియంత్రించడానికి భారత ప్రభుత్వం 2006లో చట్టం తెచ్చింది. దీని ప్రకారం ఏడాదికి రూ.12 లక్షల లోపు టర్నోవర్ ఉన్న వ్యాపారులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్ పొందాలి. లైసెన్స్ లేని వారికి ఏడాదిపాటు జైలు శిక్ష, ఆరు లక్షల వరకు జరిమానా ఉంటుంది. హోటళ్లలో, కిరాణా షాపులలో కాలం చెల్లిన వస్తువులు అమ్మితే నేరం. కల్తీ ఉన్న ఆహార పదార్థాలను హైదరాబాదులోని ల్యాబ్‌కు శాంపిల్ పంపుతారు. అక్కడ నుంచి 20 రోజుల్లో కల్తీ ఆహారంపై నివేదికలు వస్తాయి. వాటి ఆధారంగా కోర్టులో చట్టపరంగా శిక్ష వేస్తారు.

80 కేసులు నమోదు..

జిల్లాలో 2023-24 సంవత్సరానికి గాను ఇప్పటి వరకు 80 కేసులు నమోదయ్యాయి. వాటిలో 52 కేసులకు రూ. 15 లక్షల జరిమానాలు విధించాం. వీటిలో సురక్షితం కానివి, మిస్ బ్రాండ్ కేసులు నమోదు అయ్యాయి. వాటిని బట్టి కోర్టులు వివిధ రకాలుగా శిక్షలు వేశాయి. నమోదైన కేసులలో జేసీ కోర్టులో సైతం ఫెనాల్టీలు విధిస్తోంది. ప్రతినెలా 24 శాంపిల్స్‌ను సేకరిస్తాం. ముఖ్యంగా చికెన్ పకోడి, చికెన్ పదార్థాలలో వాడిన నూనెలనే ఎక్కువగా వినియోగిస్తున్నారు. అందుచేత టిపిసి మీటర్ల ద్వారా నూనెల యొక్క రీడింగ్‌ను పరిశీలిస్తున్నాం. 25 శాతం లోపు రీడింగ్ ఉంటే ఆ నూనెలను మంచి నూనెగా పరిగణిస్తాం. 25 శాతం దాటితే కల్తీ నూనెగా నిర్ధారించి కేసు నమోదు చేసి ఫెనాల్టీలు విధిస్తున్నారు.

ఆహార పదార్థాలలో రంగులు నిషేధం..

ఆహార పదార్థాలలో రంగులు కలపడం నిషేధం. స్వీటు షాపులు, హోటళ్లలో రంగులు కలిపిన ఆహార పదార్థాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. కాలం చెల్లిన వస్తువులు విక్రయించడం చట్టరీత్యా నేరం. హోటళ్లలో వాడిన నూనెను తిరిగి రెండు మూడు రోజులుగా వినియో గిస్తుంటారు. దానివల్ల కేన్సర్, ఆస్మా లాంటి రోగాలు వచ్చే అవకాశం ఉంది.ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వాడిన నూనెను మళ్లీ వినియో గిస్తుంటారు.కిరాణా షాపులలో గడువు ముగిసిన వస్తువులను విక్రయి స్తుంటారు. వాటిని విని యోగదారులు తీసుకోరాదు.

కల్తీ ఆహారంపై ప్రజలకు సూచనలు ఇలా..

వస్తువులను కొనే ముందు ఎప్పుడు తయారు చేశారు. వస్తువుకు నిర్దేశించిన గడువును గమనించి కొనుగోలు చేయాలి. గడువు పూర్తయిన వస్తువులను కొనరాదు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ ఆయిల్ ఫుడ్‌ను తినడం వల్ల రోగాలను కొని తెచ్చుకున్న వారమవుతాము. తాజాగా వేడివేడి పదార్థాలనే భుజించాలి. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్న చోటనే పదార్థాలను కొనుగోలు చేయాలి. ఈగలు, దోమలు, కీటకాలు సంచరిస్తున్న మూతలు లేని ఆహార పదార్థాలను కొనుగోలు చేయరాదు.

అవగాహన కార్యక్రమాలు ...

పాఠశాలల్లోనూ, అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ, హోటళ్లు, స్వీట్ షాపులు, పానీపూరి బండ్ల దగ్గర కల్తీ ఆహారంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. డ్రైనేజీ కాలువలపై ఏర్పాటు చేసిన పానీపూరి బండ్ల దగ్గర పదార్థాలను తినరాదు. ప్లేట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన నీటితో శుభ్రం చేయాలి. హోటళ్లలో పరిశుభ్రత పాటించాలి. హోటళ్లలో వర్కర్లు శుభ్రంగా ఉండాలి. శుభ్రమైన నీటినే వాడాలి. అలాగే కల్తీ ఆహార దుకాణాలపై దాడులు నిర్వహిస్తూ ప్రజలు కల్తీ ఆహారాన్ని తీసుకొని ప్రజలు వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

భక్తయ్య ఆశయాలు

నేటి యువతకు స్ఫూర్తి దాయకం

వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామ మాజీ సర్పంచి గోగినేని న్యాషాభక్తరాజు (భక్తయ్య) ఆశయాలు నేటియువతకు స్ఫూర్తి దాయకం కావాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉప్పుగుండూరులో భక్తయ్య 40 వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు విజ్ఞానే కంద్రం సభ్యుడు టి. శ్రీకాంత్ అధ్యక్షత వహించారు . తొలుత భక్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భక్తయ్య 30 సంవత్సరాలు పాటు సర్పంచి పనిచేసి గ్రామాభివద్ధిలో కీలకపాత్ర పోషించారన్నారు. కమ్యూనిస్టు నాయకుడిగా అప్పట్లో అంటరానితనానికి వ్యతిరేకంగా నిలిచారన్నారు. దళితుల అభ్యున్నతికి ఎనలేని కషి చేశారన్నారు. పేపరు పఠనంలో ఎంతో అవసరమని, అందుకోసం గ్రథాలయం ఏర్పాటుకు కషి చేశారన్నారు. రైతు ఉద్యమాలకు సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటాలకు అండగా నిలిచారన్నారు. పేదల పోరాటాలకు బాసటగా నిలచి తన వంతు సహకారాన్ని అందించారన్నారు. అందుకే భక్తయ్య మరణించి 40 సంవత్సరాలైన నేటికీ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్రవేసుకున్నారు. భక్తయ్యను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి, నేటినాయకులు ఆవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం, యువతను సరైన మార్గంలో నడిపించినప్పుడే భక్తయ్యకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం సభ్యులు గోగినేని ఆంజనేయులు ,మక్కెన బాబూరావు, జి.బసవపున్నయ్య, ఎన్.రామారావు, వెంకటేశ్వర్లు, కాకాని సుబ్బారావు, సర్పంచి దేవరకొండ జయమ్మ, వక్తలు దివి శ్రీదర్ బాబు , టి. శామ్యూల్ , పెంట్యాల శ్రీనివాసరావు, కొలకలూరి విజయకుమార్, కాట్రగడ్డ చంద్రబాబు, మాదాసు నాగేశ్వరరావు, గుమ్మడి వెంకటేశ్వర్లు, రైత0ు సంఘం జిల్లా అధ్యక్షుడు జె జయంతిబాబు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె.మాబు, భక్తయ్య అభిమానులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు